# Word Bible College
## &Theological Research Institute

# పాత నిబంధన ప్రామాణిక గ్రంథములు
# Canon of Old Testament

**Subject for B.Th/B.D**

# పాత నిబంధన ప్రామాణిక గ్రంథములు
## Canon of Old Testament

**By.Rev.Dr. K.Noah. Director- Word Bible College**

ఆది సంఘంలోని దేవుని నమ్ముకున్న ప్రజలు పాత నిబంధనలో ప్రామాణికంగా ఏ గ్రంథాలను అనుసరించాలని అన్వేషించసాగారు. కారణం ఏమిటంటే ఆనాడు బయలు దేరిన తప్పుడు బోదలు. వాటికి అనుసరిస్తున్న గ్రంథాలకు సంబంధం లేకపోవడమే దీనికి కారణం. దేవుని ప్రేరణ వలన,దేవుని ఎన్నికలో ఉన్న వారి వలన వ్రాయబడని పుస్తకాలను కూడా కొంతమంది అనుసరించమని బోదిస్తున్నారు. అందువలన పాత నిబంధన కాలంలో ఉన్న గ్రంథాలు ఏవి దేవుని ప్రేరణతో వ్రాయబడినవి,ఏవి దేవుని ప్రవక్తలు ప్రబోధించినవి అనే ప్రామాణికంగా కొన్ని పుస్తకాలను సంపుటి చేయవలసిన పరిస్థితి ఏర్పడినది. దానినే పాత నిబంధన కేనన్ లేదా పాత నిబంధన ప్రామాణిక గ్రంథాల సంపుటి అని అంటారు. కేనన్ అనునది గ్రీకు పదం. అనగా సమూహము, కొన్ని పుస్తకముల కలయిక అని అర్థం. అంటే పాత నిబంధన కోసం సేకరించిన గ్రంథముల కలయిక. వీటిని ప్రాత నిబంధన వ్రాతప్రతులు అని పిలుస్తారు. దీని చరిత్ర ఈ గ్రంథములను సేకరించిన విధానములను అనుసరించ తెలుసుకోవచ్చును. కేనన్ అని పిలిచే ఈ పదమును ప్రామాణిక గ్రంథములు అని చెప్పవచ్చు. ఒక నియమావళికి, ప్రమాణానికి నిలిచిన పుస్తకాలు అని అర్థం. ప్రామాణిక గ్రంథములు అంటే సంఘం తన బహిరంగ ఆరాధనలో ఉపయోగించుకునేందుకు ఆమోదించబడినవి. మరొక అర్థం చూస్తే దైవ ప్రేరణ మూలముగా వ్రాయబడినవి. అందరూ అంగీకరించు తమ విశ్వాసానికి ఆధారాలుగా స్వీకరించిన పుస్తకాలు ఈ ప్రామాణిక గ్రంథములు. దైవ ప్రేరణను పూర్తిగా అర్థం చేసుకోవాలంటే పాత్త నిబంధన ప్రామాణిక గ్రంథముల విషయం స్పష్టంగా తెలుసుకోవాలి.

### <u>లేఖనముల పట్ల ప్రాత నిబంధన దృక్పదము</u>

4వ శతాబ్దం నుండి పాత నిబంధన, క్రొత్త నిబంధన గ్రంథాలలో చేర్చిన సాధికార పుస్తకాల జాబితా తయారుచేసి పాత నిబంధన లో ఏ గ్రంథాలను చేర్చాలి? అనే కొన్ని వాదోపవాదాలు జరిగేవి.క్రీస్తుకి కొంత ముందు కాలము వరకు సమరయులు పంచకాండాలను తప్ప మిగతా పుస్తకాలను త్రోసిపుచ్చారు.ఆది సంఘములో ప్రామాణికం కాని గ్రంథాలను దైవ ప్రేరిపితాలుగా ఎంచి అనుసరించాలా? వద్దా? అనే సందిగ్ధత ఉండేది.ఈ దృక్పదం క్రీ.శ 16 వరకు కొనసాగింది.మార్టిన్ లూథర్ మత సంస్కరణ కాలంలో రోమన్ కేథలిక్ సంఘం వీటిని ఇతర పాత నిబంధన పుస్తకాలతో సమాన స్థాయిగలవిగా అంగీకరించగా ఇటు ప్రోటెస్టెంట్ సంఘాలు మాత్రం వాటిని ఊరికే చదువుకోవడానికి ఉపయోగపడే పుస్తకాలుగా భావించారు. ఒక పుస్తకం చెపుతున్న దాని వెనుక దేవుని అధకారం ఉన్నప్పుడే అంటే మానవాళికి దేవుడు శాశ్వతంగా వెల్లడి చేసిన విషయాలతో అది కూడా బాగము అయినపుడే ఆ పుస్తకం ప్రామాణిక గ్రంథాలలో ఒకటి అవుతుంది.

### <u>ప్రామాణిక గ్రంథముల ఎంపిక</u>

ఇశ్రాయేలీయుల చరిత్ర ఆరంభం నుంచి కూడా కొన్ని పుస్తకాలకు దైవాధికారం ఉన్నట్లు గుర్తించారు. మోషే చదివి వినిపించిన ధర్మశాస్త్ర గ్రంథము(నిర్గమ 24:7)యెరుషలేము ఆలయంలో దొరికిన ధర్మశాస్త్ర ప్రతి (2రాజులు.22:23) మొదలైనవి ఇందుకు ఉదాహరణలు. ఇవి పంచకాండాలలో భాగమైనవి. ఇతర పాత నిబంధన పుస్తకాలు పంచకాండాలను భక్తి శ్రద్ధలతో ప్రసావిస్తూ వచ్చాయి. (యెహోషువా.1:7,8, ఎజ్రా 3:2) పంచకాండాలు మోషే రచనలు. దేవుడు అతనితో నోటి మాటలతో మాట్లాడాడు.మిగతా భాగం దైవ ప్రేరణ క్రింద మోషే వ్రాశాడు (నిర్గమ.17:14, 24:4, ద్వితీయోప.31:9)
అతని తర్వాత వచ్చిన ప్రవక్తలు దేవుని వాక్కులు పలికి, వ్రాశారు.(1 సమూయేలు. 10:25, యిర్మియా 36 అధ్యాయం)

దేవుని వాక్కును ఇతర ప్రదేశాలకు పంపేందుకు (యిర్మియా.6:1) భావితరాల కోసం నిక్షిప్తం చేసేందుకు (నిర్గమ 17:14, యెషయా 30:8) ఇలా చేశారు. పంచ గ్రంథాలు నేడు ఉన్న స్థితికి ఏకాలంలో చేరుకున్నాయో చెప్పడం కష్టం. అయితే వీటిలో కనీసం కొంత భాగాన్ని మోషే జీవిత కాలంలోనే నిబంధన మందసం ప్రక్కన పెట్టి ఉంచారు.(ద్వితీయోప.31:14,15)

ప్రాచీన కాలంలో ఒడంబడిక ఒప్పందాలు వ్రాసిన పత్రాలను పవిత్ర స్థలాలో దాచిఉంచే ఆచారం సాధారణ విషయమే. అప్పటికే ఈ పంచగ్రంథాలను ప్రామాణిక గ్రంథాలుగా ఎంచారు. ఎజ్రా, నెహెమ్యాల కాలానికి ముందుగానే పంచగ్రంథాల నిర్మాణం పూర్తి అయిపోయింది.

## రెండు మూడు దశలలో ఎంపిక

హీబ్రూ భాషలోని మిగతా భాగమంతా ఇతర భాషలలో వేరే క్రమంలో ఉంది.

1. మొదటిది 8 పుస్తకాలు ఉన్న ప్రవక్తల భాగం

ఈ భాగం క్రింద 8 పుస్తకాలు ఇన్నాయి. అవి ఏమిటంటే

యెహూషువా,న్యాయాదిపతులు... 1,2 సమూయేలు.. 1,2 రాజులు.., యిర్మియా, యెహెజ్కేలు.., యెషయా..,1,2 చిన్న ప్రవక్తల గ్రంథాలు.

2 హేగియోగ్రాఫా ఇతర గ్రంథాలు

ఈ భాగం క్రింద 11 పుస్తకాలు ఉన్నాయి. అవి ఏమిటంటే

కీర్తనలు.,సామెతలు.,ప్రసంగి.,పరమగీతం.,విలాపవాక్యములు.,దానియేలు.,ఎస్తేరు.,ఎజ్రా.,నెహేమ్యా., దినవృత్తాంతములు.,రూతు.


వీటిలు కావ్యరీతి, చారిత్రక అంశాలు ఎక్కువ. ఉదా.,దానియేలు.,1,2 దినవృత్తాంతాలు లు బైబిల్ చరిత్ర సంక్షిప్తంగా వ్రాశారు. పై రెండూ భాగాలలోనూ పురాతన గ్రంథాలు ఉన్నాయి. ఉదా. కీర్తనలు,దినవృత్తాంత గ్రంథ భాగాలు, నవీన గ్రంథాలు ఉన్నాయి. ఉదా.,హగ్గయి,మలాకీ,కాబట్టి ఈ రెండు భాగాల ప్రామాణికత నిర్ణయం సమాంతరంగా సాగింది. ఈ పుస్తకాల సంకలనాలు కొన్ని అందుబాటులో ఉండేవి. (దానియేలు 9:2) ఎజ్రా వంటిపుస్తకాలు పూర్తిచేయబడి ప్రామాణిక గ్రంథాలుగా గుర్తింపు పొందిన తర్వాత ప్రవచన వరం ఆగిపోయిందని గుర్తించాక మాత్రమే ప్రవక్తల భాగాన్ని హేగియో గ్రాఫా భాగాన్ని సరిగా విభజించడం, వాటిలోని పుస్తకాలను అమర్చడం జరిగింది.

3. యూదా.,మక్కాబీయులు క్రీ.పూ. 165 లో ఈ విభజన చేపట్టారు.

అంతియోకస్ ఎపిపనేస్ చెల్లాచెదరు చేసిన గ్రంథపుచుట్టలను, ఇతడు సేకరించి వాటి జాబితా తయారు చేశాడు. ఈ క్రమమే పారంపర్యంగా స్థిరపడింది. హెబ్రీ బైబిల్ లో ప్రస్తుతం ఉన్న గ్రంథక్రమం క్రీ.శ. 1వ శతాబ్దం నాటికే ప్రామాణికంగా స్థిరపడినది అనడానికి ఆధారాలు ఉన్నాయి.

క్రైస్తవ యుగంలో జరిగిన సంఘటన

క్రొత్తనిబంధనలో యేసు యూదా లేఖనాలలోని 3 భాగాలను అంగీకరించాడు. ఆ విధంగా ఆది క్రైస్తవులు యూదులతో పాటు పాత నిబంధన ప్రామాణిక గ్రంథాలు గురించిన పూర్తి జ్ఞానం కలిగి ఉండేవారు. అయితే క్రైస్తవులకు యూదా మతంతో వచ్చిన చీలిక క్రైస్తవ్యం ప్రపంచమంతా వ్యాపించడంతో క్రైస్తవులుగా మారిన అన్యజనాల వారిలో పాత నిబంధన ప్రామాణిక గ్రంథాలు గురించి కొన్ని సందేహాలు తలెత్తాయి. కొత్త జాబితాలు తయారయ్యాయి. వివిధ సూత్రాల ఆధారంగా మార్పులు చేర్పులు జరిగాయి. ఎంతోమంది మేధావులు ఎన్నో విధాలుగా పరిశీలించి ఏర్పాటు చేసిన గ్రంథ సంపుటములను ఇప్పుడు మనం చదువుకుంటున్నాము. వీటినే ప్రామాణిక గ్రంథాలు అంటారు.



## బైబిల్ కేనన్

వ్రాతప్రతులు కేనన్ యొక్క అధికారము పొందుటకు కొన్ని నిర్థిష్ట సూత్రములను పాటించారు.
కేనన్ యొక్క అవసరత:

1. ఏ వ్రాత ప్రతులు దేవుని ప్రేరేపిత గ్రంథములో గుర్తించుటకు
2. తప్పుడు బోధల నుండి ప్రజలను కాపాడుటకు మరియు తప్పుడు బోధలను ఖండించుటకు
3. లేఖనములు కాలగర్భంలో కలిసిపోకుండా ముందు తరముల వారికి అందజేయుటకు
4. క్రైసవులయొక్క సాహిత్యము నాశనము చేయబడాలని చక్రవర్తులు, రాజులు ఆజ్ఞలు ఇచ్చినప్పుడు ఏ గ్రంథములను జాగ్రత్తగా కాపాడాలో తెలిసికొనుటకు
5. వేరేభాషలలోనికి వ్రాత ప్రతులను తర్జుమా చేయాల్సిన అవసరం వచ్చినప్పుడు ఏ గ్రంథాలను అధికారిక లేఖనముల క్రింద
   అందజేయాలో తెలియజేయుటకు.

### కేనన్ యొక్క అర్హతలు:

1.వ్రాత ప్రతి ఒక దైవ ప్రవక్త చేత వ్రాయబడి ఉండాలి.
2. సంబంధిత రచయిత మాటలు దేవుని కార్యముల చేత దృడపరచబడాలి
3.వ్రాతప్రతి లోని సందేశము దేవుని గూర్చిన సత్యమును తెలియజేయాలి.
4 తెలియజేయబడిన సత్యము దేవుని శక్తితో నింపబడి ఉండాలి.
5. ఆ సత్యము దేవుని ప్రజలు చేత అంగీకరించబడి ఉండాలి.

### పాత నిబంధన కేనన్

ప్రస్తుత కాలంలో ప్రపంచ క్రైస్తవులు చదువుతున్న పాత నిబంధనలో ఉన్న పుస్తకాలు క్రీ.పూ.9-10 శతాబ్దాల మధ్య యూదా మత పెద్దలు తయారు చేసిన పాత నిబంధన కేనన్(పాతనిబంధన పుస్తకాల సంపుటి)

2.క్రీ.శ. 90 లో జరిగిన జామ్నియా సమావేశంలో పాత నిబంధన కేనన్ ధృవీకరించబడినది.

హీబ్రూ భాషలో వ్రాయబడిన పాత నిబంధన మూడు భాగాలుగా విభజించబడినది.

1. ధర్మశాస్త్రము: అధికారిక కేనన్ క్రింద క్రీ.పూ 3వ శతాబ్దం నుండి పరిగణలోనికి తీసుకోబడినది.
2. ప్రవక్తలు : అధికారిక కేనన్ క్రింద క్రీ.పూ 2వ శతాబ్ధం నుండి పరిగణలోనికి తీసుకోబడినది
3. రచనలు: రచనలు అధికారిక కేనన్ క్రింద క్రీ.పూ. 100 నుండి పరిగణలోనికి తీసుకోబడినది.

మొదట పాతనిబంధనలో 22 పుస్తకాలు ఉండేవి. తర్వాత కేనన్ ప్రక్రియ జరిగి దేవుని ప్రేరేపిత గ్రంథాలుగా 39 పుస్తకాలు పరిగణలోనికి వచ్చాయి.

1,2 భాగములు కలిగిన వాటిని కలిపి ఒకే గ్రంథముగా(దినవృత్తాంతములు, సమూయేలు, రాజులు) ,12 మంది ప్రవక్తల పుస్తకాలను కలిపి ఒకే పుస్తకముగా పరిగణించేవారు.

కేథలిక్ పీఠాధిపతి ఫాధర్ అగస్టీన్ సహకారంతో క్రీ.శ 1546లో పాతనిబంధన కేనన్‌కు దైవప్రేరేపితం కాని పుస్తకాలు(అపోక్రిపా) చేర్చబడ్డాయి. అయితే అపోక్రిప పుస్తకాలను రోమన్‌కేథలిక్ సంఘము ఆమోదం పొందినది కానీ ప్రొటెస్టెంట్ సంఘాలు తిరస్కరించారు.

మలాకీ గ్రంథము తర్వాత పరిశుద్ధాత్మ ఇశ్రాయేలు నుండి వెళ్లి పోయెను అని, దేవుడు మరియుయు ఏ ఇతర ప్రవక్తల ద్వారా కూడా మాట్లాడలేదని, అది దేవుడు మాట్లాడని చీకటి కాలమని యూదుల నమ్మారు.

# స్క్రైబులు: Scribes

ఈనాడు మనకు ఏదైనా ఒక పుస్తకం డూప్లికేట్ కావాలంటే జెరాక్స్ చేయిస్తాము. దీనిని ఒరిజినల్ నుంచి డూప్లికేట్ కాపీ తయారు చేయడం అని అనవచ్చు. అలాగే ఆనాటి ప్రజలకు ఇలాంటి సౌకర్యం లేదు. అందు వలన ప్రాచీక గ్రంథాలను తిరిగి వ్రాయడానికి ప్రతులను వ్రాయువారు (స్క్రైబులు) ఉండేవారు. వీరిని క్రొత్త నిబంధన గ్రంథములో శాస్త్రులు అని పిలిచారు. నాశనం అయిపోతున్న గ్రంథాలను జంతు చర్మాలమీద, ప్యాపిరస్ మీద తిరిగి వ్రాయడం వీరి యొక్క విధి. వీరు ప్రత్యేకించబడినవారు. పాత నిబంధన కాలంలో వీరు బైబిల్ యొక్క క్రొత్త ప్రతులను చేతితో వ్రాయుట ద్వారా తయారు చేసేవారు ఒక్కోసారి అసలు ప్రతిని ముందు పెట్టుకొని దాని నకలు తయారు చేసేవారు.

ఒక్కోసారి సమాజమందిరపు అధికారి నోటితో చెపుతూ ఉండగా విని తర్జుమా చేసేవారు. తర్జుమా చేసేవారు కొన్ని నిర్దుష్ట నియమాలకు లోబడి తర్జుయా చేసేవారు.. ఒక సారి నకలు తయారు చేసిన తర్వాత పాత ప్రతులను పవిత్ర వద్దతిలో దహనము చేసేవారు. క్రొత్తప్రతిని పాత ప్రతి కన్నా చాలా పవిత్రంగా భావించేవారు. నియమములను అనుసరించకుండా తర్జుమా చేసిన ప్రతులను కూడా దహనము చేసేవారు. యూదులలో మసోరిట్ తెగకు చెందిన వారు ఈ బాధ్యతలను చేపట్టేవారు. సుమారు క్రీ.పూ.500 నుంచి వీరు ఉన్నట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి.

వీరి గురించి బైబిల్ నందు 1 దినవృత్తాంతములు 2:55 లో స్పష్టంగా వ్రాయబడిఉన్నది. వీరు ఎంతో నిష్ట కలిగ ఈ పనిని జరిగించేవారు.

## స్క్రైబులు - తర్జుమా నియమములు:

1. సమాజమందిరపు చుట్ట పవిత్రమైన జంతువుల చర్మము మీదనే వ్రాయబడాలి.
2. ఒక యూదునిచే సమాజ మందిరములో ఒక ప్రత్యేకమైన సంగతిని ఉద్దేశించి సిద్ధ పరచాలి.
3. వీటిని పవిత్రమైన జంతువుల నుండి తీయబడిన జంతు దారములతో జత కలిపి కట్టాలి.
4. ప్రతి చర్మానికి ఒక ఖచ్చితమైన సంఖ్య గల నిలువు వరుసలు ఉండాలి. అవి కోడెక్స్ అంతటిలో సమానంగా ఉండాలి.
5. ప్రతి నిలువ వరుసకు 48 నుండి 60 అడ్డ వరుసల మధ్య ఉండాలి. వెడల్పు కేవలం 30 అక్షరములే ఉండాలి.
6. ప్రతి ప్రతిలో ముందు వరుస గీతలు గీయాలి. వరుస లేకుండా మూడు మాటలు వ్రాయబడితే అది నిరుపయోగం.
7. సిరా నల్లదైయుండాలి. ఎరుపు, ఆకుపచ్చ మరేరంగును వాడకూడదు. సిరా నిర్దుష్టమైన పదార్థములతో మాత్రమే తయారు చేయాలి.
8. అసలు ప్రతికి కొంచెం కూడా తేడా ఉండకూడదు.
9 ఏ ఒక్క అక్షరముగాని, పదముగానీ, జ్ఞాపకము ఆధారముగా వ్రాయకూడదు. అసలు ప్రతి చూసే వ్రాయాలి.
10. ప్రతి హల్లుకు మధ్య దారము లేదా వెంట్రుకంత దూరము ఉండాలి.
11. 2 భాగముల మధ్య ప్రతి క్రొత్త భాగము మధ్యస్థల 9 హల్లుల దూరం ఉండాలి.
12. ప్రతి గ్రంథము మధ్య 3 వరుసలు యెడము ఉండాలి.
13. మోషే 5వ గ్రంథము ఖచ్చితముగా 1 వరుసతో అంతమవ్వాలి. ఈ నియమము మిగతా గ్రంథాలకు వర్తించదు.
14. యూదుల సంప్రదాయ దుస్తులు ఖచ్చితంగా ధరించాలి. తన శరీరమంతా శుభ్రపరుచుకోవాలి.. అప్పటి వరకు సిరాలో ముంచిన కలముతో దేవుని పేరు వ్రాయకూడదు.

దేవుని పేరు వ్రాయునప్పుడు ఒక పెద్ద అధికారిగానీ, ఒక రాజుగానీ వచ్చి మాట్లాడినా పట్టించుకోకూడదు.

పాత నిబంధన  లేఖనములు పరిశుద్ధ లేఖనములుగా క్రొత్త నిబంధన లో వర్ణించబడ్డాయి. (రోమా. 4:1, యోహాను 5:39, రోమా 1:4, 2 తిమోతి. 3:14, మత్తయి 4వ అధ్యాయము, లూకా 24:44)
చరిత్రకారుడైన జోసిఫస్ క్రీ.శ 95 లో ఎపియస్ కు వ్యతిరేకంగా తన పుస్తకంలో యూదులు బైబిలు నందు పాత నిబంధనలో గల 22 పుస్తకములు ఉన్నాయని వ్రాశాడు. అవి ఇప్పటి 39 పుస్తకములతో సమానము.
క్రీ.శ 3వ శతాబ్దంలో ఒరిగెస్ అనే 22 పుస్తకముల జాబితా ఇచ్చారు.
క్రీ.శ 4 వ శతాబ్ధంలో జెరోము తన తర్జుమాలో 22 పుస్తకములనే అంగీకరించాడు

## వ్రాయబడిన పద్ధతులు

చాలా శతాబ్దాల వరకు ప్యాపిరస్ మీద వ్రాయటము వాడుకగా ఉండేది కొన్ని సార్లు ప్యాపిరస్‌కు ఒక వైపున, కొన్ని సార్లు ప్యాపిరస్‌కు రెండు వైపులా వ్రాసేవారు వీటినే చుట్టలుగా చుట్టి భద్రం చేసేవారు. ఒక్కో చుట్ట పొడవు 32నుండి35 అడుగులు ఎత్తు 9 నుండి 10 అంగుళాలు ఉండేవి. ప్యాపిరస్ తర్వాత జంతు చర్మాలను లేఖనాలను వ్రాయటానికి వాడేవారు. ఆ తర్వాత కాలలేఏలో వాటికి బదులు కోడెక్ (పుస్తక రూపము) ఉపయోగించుఏవారు ప్రారంభ రోజులలో సువార్తలను అన్నింటిని కలిపి ఒక కోడెక్స్ క్రింద, పౌలు వ్రాసిన పత్రికలను కలిపి ఒక కోడెక్స్ క్రింద చేసి వాడారు. తర్వాత రోజుల్లో క్రమంగా అభివృద్ధి జరిగి బైబిల్ అంతటినీ ఒక కోడెక్స్‌గా చేశారు.
కోడెక్స్ వినియోగం క్రీ.శ. 2వశతాబ్ధం నుంచి విరివిగా వాడుకలో ఉండేది ఆనాటి క్రైస్తవులు లేఖనాలను భద్రం చేయడానికి ఈ విధానం ను ఎక్కువగా ఉపయోగించేవారు

**హీబ్రూభాష:**

ఇది యూదుల మాతృభాష, పాతనిబంధనలో చాలా భాగము ఆదిమ హీబ్రూ భాషలో వ్రాయబడినది. లేఖనములను హీబ్రూ భాషలో వ్రాయడం మోషేతో మొదలుపెట్టబడినది, పాత నిబందనలో అనేక ప్రముఖులు వ్రాశారు. హీబ్రూభాషను కుడి నుండి ఎడమ వైపుకు వ్రాస్తారు. వ్రాయబడిన విషయములను నిలువు వరుసలో అమరుస్తారు.ప్రతి అక్షరము క్రింద కొన్ని చుక్కలు, కొమ్ములు ఉపయోగించేవారు.

**అరామిక్** : యేసుక్రీస్తు వారి కాలములో అరామిక్ భాష వాడుకలో ఉండేది.సిరియా చుట్టుప్రక్కల నివసించేవారు అరామిక్ భాషను మాట్లాడేవారు. ఆ భాషను హీబ్రూ అక్షరాలను ఉపయోగించేవారు కానీ, పదాలు వేరుగా ఉండేవి.
పాత నిబంధనలో యిర్మీయా,ఎజ్రా,దానియేలు మరియు క్రొత్త నిబంధనలో కొన్ని భాగములు అరమిక్ భాషలో వ్రాయబడినవి..

**గ్రీకు భాష :**

క్రొత్త నిబంధన మొత్తం కూడా గ్రీకు కొయినే భాషలో వ్రాయబడినది. గ్రీకులో వ్రాయబడిన ప్రతులు రెండు రకాలుగా ఉండేవి.

1. యన్షియల్: అంటే అక్షరములు కలిపి ఒకే వరుసలో ఖాళీలేకుండా ప్రక్కప్రక్కన వ్రాయబడిన భాష
2. మినుస్కుల్స్: అంటే అక్షరములు గొలుసుకట్టుగా పదముల మద్య ఖాళీలతో వ్రాయబడిన భాష

ఆ



## పాత నిబంధన మూల ప్రతులు

1. అలోప్పో కోడెక్స్ ( క్రీ.శ.900 కాలము నాటివి)
2. లెనిన్ గ్రాడ్‌కోడెక్స్ (క్రీ.శ.1010)

పై రెండు ప్రతులలో మొత్తం పాతనిబంధన గ్రంథములు ఉన్నాయి.

3 కైరో కొడెక్స్ (క్రీ.శ.895) దీనిలో ప్రవక్తల గ్రంథములు ఉన్నాయి.
4. ప్రవక్త లెనిన్ గ్రాండ్ కోడెక్స్ (క్రీ.శ. 916) దీనిలో యెషయా,యిర్మియా,యెహెజ్కేలు, చిన్న ప్రవక్తల గ్రంథములు ఉన్నాయి.
5. బ్రిటీష్ మ్యూజియం ధర్మశాస్త్రము కోడెక్స్(క్రీ.శ 900)
6. మృత సముద్రపు చుట్టలు(క్రీ.శ 100)
7. సమరయ ధర్మ శాస్త్రము (క్రీ.శ. 400)
8. అరామిక్ టార్గమ్ (క్రీ.శ. 500)
9. సిరియన్‌ల పెషిత్తా (క్రీ.శ.1వ శతాబ్దం)
10. లాటిన్ వల్గేట్ (క్రీ.శ. 390-405)
11. గ్రీకు సెప్టువజెంట్ (క్రీ.శ. 250)
12. హెక్సాప్లా (క్రీ.శ.231)



**కనన్ (ప్రామాణిక గ్రంథముల) యొక్క అర్హతలు:**

1. వ్రాత ప్రతి ఒక దైవ ప్రవక్త చేత వ్రాయబడి ఉండాలి.
2. సంబంధిత రచయిత మాటలు దేవుని కార్యముల చేత దృడపరచబడాలి
3. వ్రాతప్రతి లోని సందేశము దేవుని గూర్చిన సత్యమును తెలియజేయాలి.
4 తెలియజేయబడిన సత్యము దేవుని శక్తితో నింపబడి ఉండాలి.
5. ఆ సత్యము దేవుని ప్రజలు చేత అంగీకరించబడి ఉండాలి.

